# ఎవరితో ఎలా మాట్లాడాలి?

## (రామాయణంలో హనుమంతుడు)



ఉషశ్రీ

గాయత్రీదేవి



ఆ రోజుల్లో పండితుల కర్మాగారంగా ప్రసిద్ధి పొందిన పశ్చిమగోదావరి జిల్లా కాకరపర్రులో జన్మించిన శ్రీ ఉషశ్రీకి తల్లి (కాశీ అన్నపూర్ణ) తండ్రులే (పురాణపండ రామమూర్తి) ప్రథమ గురువులు.

కవీ, కథకుడూ, నాటకకర్తా అయిన ఉషశ్రీ ఆకాశవాణిలో (1965) ప్రవేశించి, సూటిగా లక్ష్యంవైపు దూసుకుపోయే బాణం లాంటి తన వాక్కుతో (1973 నుండి దశాబ్దం పైగా) ఎందరికో ధర్మసందేహాలు తీర్చారు. రామాయణ, మహాభారత కావ్యాలని మథించి, మధుర గంభీర గళంతో అశేష జనావళికి జ్ఞానసుధను పంచారు. ఉపన్యాసాన్ని ఒక కళగా రూపొందించి రామాయణ భారతోపన్యాసాలతో యావదాంధ్రదేశాన్నీ ఉర్రూతలూగించారు. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారు సి.డిల రూపంలో ఆ జ్ఞానసుధని ఆస్వాదిస్తూనే ఉన్నారు.

మానవజాతి సర్వకాలాలలోనూ సుఖశాంతులతో మనుగడ సాగించడానికి అవసరమయిన విశేషాలు అందించే గ్రంథాలు అని ప్రతిపాదిస్తూ ఆయన రాసిన రామాయణ భారత భాగవతాల ప్రతులు లెక్కలేనన్ని లక్షల సంఖ్యలో పాఠకులకి చేరాయి. చేరుతూనే ఉన్నాయి. తన జీవితాన్ని (1928-1990) కావ్యత్రయ ప్రాచుర్యానికి అంకితం చేసిన ఉషశ్రీ కలం, గళం అమరం.



రెండున్నర దశాబ్దాలుగా ఎందరికో వైద్యసేవలూ, మాస, దిన పత్రికలూ, టి.వి. ఛానెల్స్, పుస్తకాల ద్వారా అందరికీ ఆరోగ్య సూచనలూ–

వైద్య విద్యార్థులకి పాఠ్యగ్రంథాలూ – అందిస్తున్న డాక్టర్ గాయత్రీదేవి ఉషశ్రీ పెద్దమ్మాయి.

వారసత్వంగా సంక్రమించిన 'రచనాసక్తితో – అప్పుడప్పుడూ కథలూ, రేడియో నాటికలూ, రూపకాలూ రాసే గాయత్రీదేవి, తండ్రి అసంపూర్ణ రచన 'రామాయణంలో హనుమంతుడి'ని పూర్తి చేశారు.

తన రచనలకి కొన్ని అవార్డులతో పాటు భరతముని ఆర్ట్స్ అకాడమీ వారి 'ఆదర్శవనిత' పురస్కారం అందుకున్నారు.

# ఎవరితో ఎలా మాట్లాడాలి?

(రామాయణంలో హనుమంతుడు)

**ఉషశ్రీ**

**గాయత్రీదేవి**

ఉషశ్రీ మిషన్

రేడియో కాలనీ, విజయవాడ - 520 008

**EVARITO ELA MATLADALI**
*(Ramayanamlo Hanumantudu)*
**Ushasri**

© Ushasri Mission

*Cover design :* Bapu

Ushasri Mission
Radio Artistes' Colony
Vijayawada 520008

*First edition :* 2008

*For copies:*
**Dr.GayatriDevi**
Mumbai
Ph: 022-22183149

**Ushasri Mission**
Vijayawada Ph: 9848113681
Hyderabad Ph: 9848598797

**Visalandra Book House** all Branches
**Navodaya Publishers** Vijayawada
**Navodaya Book House** Hyderabad

*Printed at*
**SriSri printers**
Vijayawada-2
Ph. (0866) 2433359
Cell : 94906 34849

Price : Rs. 40/-
$. 5

# ముందుమాట

మాట చేతకాక విరోధాలు తెచ్చుకొని ప్రాణాలు కోల్పోయే వారెందరో ఉన్నారు.

మాటతో లోకాన్ని జయించి, సమాజంలో సన్మానాలు పొందే వారూ ఉన్నారు.

మాట్లాడడం అనే విద్య నేర్చుకోవాలనుకున్న వారికి హనుమంతుడే గురువు. ఆ మహనీయుడు కార్యాచరణ దీక్షలో కూడా నేటి యువతీ యువకులకి ఆదర్శప్రాయుడు.

అని ఎంతో గాఢంగా నమ్మేవారు ఉషశ్రీ.

ఆ విషయాన్ని అందరికీ తెలియజేయాలన్న కోరికతోనే 'రామాయణంలో హనుమంతుడు' అనే పుస్తక రచనని ప్రారంభించారు.

అయితే అది అసంపూర్ణంగా మిగిలిపోయింది.

ఉషశ్రీ తన ఉపన్యాసాలలో తెలిపిన భావాలను అధ్యయనం చేసిన ఆయన పెద్దమ్మాయి (డా॥ గాయత్రీదేవి) ఈ అసంపూర్ణ రచనని ఆయన మాటలలోనే పూర్తి చేశారు.

రెండు ముద్రణలు పొందిన ఆపుస్తకం ఆధారంగా "ఎవరితో ఎలా మాట్లాడాలి?" రూపుదిద్దుకుంది, ఉషశ్రీ పెద్దమ్మాయి చేతిలోనే.

ఉషశ్రీ జీవితాశయాలని ప్రజలకి చేరువ చెయ్యాలన్న ఉద్దేశ్యంతో కార్యక్రమాలు మొదలు పెట్టిన 'ఉషశ్రీ మిషన్' మీ అభిప్రాయాలనూ, సలహా సహకారాలనూ కోరుకుంటోంది.

**– ఉషశ్రీ మిషన్**

# ఎవరితో ఎలా మాట్లాడాలి?

*(రామాయణంలో హనుమంతుడు)*

జంతువులకి లేనిదీ, మానవుడికి దైవం అనుగ్రహించినదీ వాక్కు. మనలోని ఆలోచనలనీ, భావాలనీ వ్యక్తం చేసుకోగల శక్తి వాక్కులో ఉన్నది. ఈ వాక్శక్తిని సద్వినియోగ పర్చుకోవడంలోనే మనిషి గొప్పతనం ఉన్నది. ఒక మాట మాట్లాడడానికి ముందు ఆలోచించి ఏ పదాలు అవసరం, ఏ పదాలు అనవసరం, ఏ మాటలు ఎదుటిమనిషికి మన మనసులోని భావాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి, ఏ మాటలు అపార్థాలకి దారితీస్తాయి, ఏ పదాలు వాడడం వలన, భావం వ్యక్తం అవ్వడమే కాక మనోరంజకంగా ఉంటుంది అనే విషయాన్ని ఆలోచించి, మాట్లాడడం ఎలా అనే అంశాన్ని సాధన చేసినట్లయితే వారికి తిరుగులేదు అని నిరూపించాడు రామాయణంలో హనుమంతుడు.

రామాయణంలో హనుమంతుణ్ణి ఎరిగిన వారు చాలా తక్కువగా ఉంటారు. రామాయణం చదివిన వారిలో, వ్యాఖ్యాతలలో, భాష్యకారులలో అనేకుల దృష్టిలో హనుమంతుడు రామభక్తుడు.

రామనామం చెవిని పడగానే తలవంచి ఆనందబాష్పాలు విడిచే హనుమంతుని ఎరిగినవారు అసంఖ్యాకులు. వాల్మీకి రామాయణంలో ఉన్న రామదూత హనుమంతుడు, తలవంచి బాష్పాలు వదిలేవాడు కాడు.

రావణుని పది తలలూ వంచి కంటతడి పెట్టించగల ధీరుడు, ధీమంతుడు. అటువంటి హనుమంతుడు రామాయణంలో సాక్షాత్కరిస్తాడు.

కాని రామానుజస్వామివారి భక్తిమార్గం దేశంలో నల్లేరుపై బండిలా సాగిన తరువాయి, రామాయణం వైష్ణవ స్వాముల పారాయణ గ్రంథమూ, ప్రవచనగాథా అయిన తరువాత హనుమంతుని అవతారం మారిపోయింది. రామభక్తుల కంటే హనుమద్భక్తులే దేశంలో అధికమయ్యారు. ఆలయాలలో మాత్రమే కాదు, నాలుగురోడ్ల కూడలిలో సైతం హనుమంతుని విగ్రహాలు లక్షల సంఖ్యలో వెలిశాయి. ఆయనకు అర్చనలు, ఆకుపూజలు, అష్టోత్తరాలు, సహస్రనామాలు సాగాయి, సాగుతున్నాయి.

ఇవన్నీ సాగడానికి ముందున్న హనుమంతుని ధీ, ధీర మూర్తిని రామాయణంలో దర్శించబోతున్నాం.

ఎప్పుడు, ఎక్కడ ఎవరితో ఎంత మాట్లాడాలో తెలిసిన వాడు హనుమంతుడు. ఈ దృష్టితో హనుమంతుని వెంట సావధాన చిత్తంతో నడవాలి.

ఆ విశ్వరూప సందర్శనానికి మీ మనోనేత్రాన్ని తెరవండి. భక్తితో చేతులు జోడించి, కన్నులు మూసుకోకుండా, ఆసక్తితో అధ్యయనం చెయ్యడానికి సన్నద్ధులుకండి.

కొద్ది క్షణాలు ఆ మేరునగధీరుని వెంట, శబ్ద బ్రహ్మవేత్త పదాలలో ధ్యానముంచండి. ఆ తరువాయి ముక్కుపుటాలకు త్రాళ్ళుపోసి లాగుతాడు. మీ ధీశక్తిని వికసింపజేసి మానవత్వాన్ని ప్రవృద్ధం చేస్తాడు.

* * *

శ్రీ మద్రామాయణంలో కథానాయకుడైన రాముని సరసన నిలబడేవాడు హనుమంతుడొక్కడే. బాల, అయోధ్య, అరణ్య కాండలలో కథ అంతా రాముని చుట్టూ నడుస్తుంది, దశరథ మరణ సన్నివేశం తప్ప.

కిష్కింధలో అడుగుపెడతాం, హనుమంతుడు ప్రవేశిస్తాడు, అది మొదలు పట్టాభిషేక పర్యంతం కథ హనుమంతుని వెంట నడుస్తుంది. శ్రీరాముడు ప్రభువు, హనుమంతుడు సేవకుడు. ఆయన సంసారి, ఈయన బ్రహ్మచారి. సింహాసనాన్ని తృణప్రాయంగా విడిచి వచ్చిన రాకుమారుడాయన.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=74**